


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం / 04 మే / 2025 / పేజీలు 04


జిల్లాలో నీట్ పరీక్షను

## సమర్ధవంతంగా నిర్వహించాలి

- పరీక్షకు హాజరు కానున్న 1 వేయి 204 మంది అభ్యర్థులు - పరీక్ష రోజున ఉదయం 9 గం.ల లోపు ప్రశ్నాపత్రాలు కంట్రోల్ రూమ్లో ఉంచాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2 లో



త్వరలో అందుబాటులోకి

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, మే 3, సూర్య మేజర్ న్యూస్:



ప్రజలకు మరింత అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా వేగవంతమైన, మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నిర్మాణం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాల భవనాల నిర్మాణ పనులను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావుతో కలిసి పరిశీలించారు. ( మిగితా...2లో )

మైనర్ డ్రైవింగ్

## చట్టరీత్యా నేరం

- వారం రోజులలో 295 వాహనాలు స్వాధీనం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**అదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్:** 18 సంవత్సరముల లోపు పిల్లలు మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కాకుండా జిల్లాలో




మొట్టమొదటిసారిగా మైనర్ డ్రైవింగ్ చేసిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని తల్లిదండ్రులకు యువతకు మైనర్లకు అవగాహన కార్యక్రమం కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ( మిగితా...2లో )

ఆస్పిరేషనల్ బ్లాక్ లో మౌలిక వసతుల కల్పనకు

## అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి,03 మే,సూర్య మేజర్ న్యూస్**



జిల్లాలోని తిర్యాణి ఆస్పిరేషన్ బ్లాక్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో తిర్యాణి ఆస్పిరేషన్ బ్లాక్ లో 38 అంశాలపై జిల్లా శిశు సంక్షేమ, వైద్య, విద్య, పశుసంవర్ధక, వ్యవసాయ, టి ఫైబర్, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గత 2 సంవత్సరాల నుండి తిర్యాణి ఆస్పిరేషన్ బ్లాక్ లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా 38 అంశాలపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భం దాల్చిన వారి వివరాలను తప్పనిసరిగా పోర్టల్ లో నమోదు చేయాలని, ప్రసవం తర్వాత వివరాలు కూడా నమోదు చేయాలని, ( మిగితా..2లో )

వేసవి శిక్షణ శిబిరాన్ని

## సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,మే03, సూర్య మేజర్ న్యూస్ :**

వేసవి సెలవులలో విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తూ పాఠ్య, పాఠ్యేతర అంశాలను అందిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాలికల వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్, డాన్స్, మ్యూజిక్, యోగ, మెడిటేషన్, కంప్యూటర్ కోడింగ్, పెయింటింగ్ మొదలైన అంశాలలో శిక్షణ అందించేందుకు శిబిరం




ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని, ఈ నెల 17వ తేదీ వరకు 15 రోజుల పాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక బృందం, వ్యవస్థను సమర్ధవంతంగా నడిపించే వ్యక్తి నాయకుడని, విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను శాలవర్చుకోవాలని అన్నారు. ( మిగితా...2లో )

## అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డు జారీ

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,03 మే, సూర్య మేజర్ న్యూస్ :**



రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తుదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డు జారీ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పెండింగ్ లో ఉన్న నూతన రేషన్ కార్డులు, కార్డులలో సభ్యులను చేర్చడంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తులను సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారిని ఎంపిక చేసి జిల్లాలో 956 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డులలో పిల్లలను చేర్పించుట, ఇతర మార్పులకు సంబంధించి 29 వేల 237 దరఖాస్తులు విచారించి ఆమోదించడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మీ- సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారుల ఎంపికకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## చెరువు తవ్వకాలు ఆపాలి అన్నందుకు ఎమ్మెల్యే అసహనం

**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఇటిక్యాల పెద్ద చెరువులో మట్టి తవ్వకాల పేరుతో కొందరు ఇరిగేషన్ అధికారులు రియల్ ఎస్టేట్



వ్యాపారులకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వానికి సీనరేజ్ టాక్స్ పేరిట నామమాత్రపు చలాన్ లు కట్టి కొందరు మట్టిని నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ ఏం ఎల్ నాయకులు, చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మత్స్య కారులు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి మట్టి తవ్వకాలకు అనుమతులు ఉంటే గత నెల 27 నుంచే తవ్వకాలు మొదలుపెట్టినట్లు ఆరోపించారు. చెరువు ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ లను నిర్ధారించకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో మిలాకత్ అయి చెరువును చెరపడుతున్నారని మండిపడ్డారు. ( మిగితా...3లో )

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- రోడ్డు భద్రతా అవగాహణ సదస్సులో సీఐ శశిధర్ రెడ్డి

**మందమర్రి, మే 3, సూర్య మేజర్ న్యూస్.**

ప్రమాదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాలని సర్కిల్ సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు. యాపల్ ఏరియాలో ఇటీవల తరచుగా ప్రమాదాలు చోటుచేసుకున్న నేపథ్యంలో శనివారం యాపల్ ఏరియా ప్రాంత వాసులకు బీఆర్ఎస్ నాయకులు అబ్బాస్ అధ్యక్షతన నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై ఎస్ రాజశేఖర్ లు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు దాటే సమయంలో ఏమైనా వాహనాలు వస్తున్నాయా లేదా అని ఇరువైపులా చూసి రోడ్డు దాటలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సురక్షిత డ్రైవింగ్ చేయాలని, చరవానిలో మాట్లాడుతూ వాహనం నడుపరాదని సూచించారు. రోడ్డు అవతలి వైపుకు దాటేందుకు జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు.




ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి(363) అధికారులు, యాపల్ ఏరియా ప్రాంత వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 04 మే 2025

## జిల్లాలో నీట్ పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించాలి

**- పరీక్షకు హాజరు కానున్న 1 వేయి 204 మంది అభ్యర్థులు - పరీక్ష రోజున ఉదయం 9 గం.ల లోపు ప్రశ్నాపత్రాలు కంట్రోల్ రూమ్లో ఉంచాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో నీటి పరీక్షను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నీట్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజీవ్నగర్లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీట్ పరీక్ష నిర్వహణ కొరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల-మంచిర్యాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల-రాజీవ్ నగర్, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 1 వేయి 204 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 1.30 గం.ల లోగా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల వద్ద 144, 163 సెక్షన్లు అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలా శాఖ అధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ అధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు నేయాలని, పరీక్ష రోజున ఉదయం 9 గం.ల లోపు ప్రశ్నాపత్రాలు కంట్రోల్ రూమ్లో ఉంచాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలోనికి నిబంధనల ప్రకారం ఆభరణాలు, మొబైల్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి అభ్యర్థిని పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మహిళా అభ్యర్థుల పరిశీలన కొరకు మహిళా సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్ష



ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 4 పరీక్షా కేంద్రాలలో ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక ముఖ్య పర్యవేక్షకుడు, పాలనా విభాగం నుండి ఒక నోడల్ అధికారి, పోలీసుశాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్.. అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పారిశుద్ధ్యం, త్రాగునీరు, దివ్యాంగుల కొరకు వీల్ఛైర్స్ ఇతర అన్ని సదుపాయాలు కల్పించడం. జరిగిందని తెలిపారు. పెన్ను, పెన్సిల్, ఎరేజర్, షార్ప్నర్, వైట్నర్ మొదలగు వాటిని అనుమతించడం జరగదని, అభ్యర్థులకు అవసరమైన పెన్నులను పరీక్షా కేంద్రంలోనే అందించడం జరుగుతుందని, ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం

**- వారం రోజులలో 295 వాహనాలు స్వాధీనం**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మైనర్ డ్రైవింగ్ చేయడం నేరమని, చట్టరీత్యా ఇకనుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. మైనర్లకు డ్రైవింగ్ ఇచ్చిన వాహన



యజమానులు తల్లిదండ్రులు కేసులలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. ఒకవేళ మైనర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందనే విషయాన్ని తెలియజేశారు. మధ్యతరగతి కుటుంబ సభ్యులు 18 సంవత్సరాల పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసెన్సును తీసుకోవాలని తగిన సహాయం అందజేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 295 మైనర్లు వాహనాలతో పట్టుబడ్డారని, 295 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని, ప్రస్తుతం వారి తల్లిదండ్రులకు వాహనాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారందరి తల్లిదండ్రులకు ఈరోజు హెడ్ క్వార్టర్స్ నందు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు నడిపే శక్తి ఉండదని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రిపూట, రోడ్లపై అనవసరంగా తిరగకుండా ఉండాలని గమనించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమై ప్రాణ నష్టం సంభవిస్తుందని, లేదా సరిగ్గా వాహనాలు నడిపే వారి కి ప్రమాదం చేసి వారి ప్రాణాలకు కుటుంబ సభ్యులకు హాని కలిగించే విధంగా గురవుతున్నారనే, విషయాన్ని తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లో తల్లిదండ్రులు పిల్లలు వాహనాలు నడపడానికి ప్రోత్సహించకుండా ఉండాలని కఠినంగా తెలియజేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పకుండా లైసెన్సును కలిగి ఉండాలని లైసెన్సు తీసుకునే క్రమంలో రోడ్డు నియమాలను నిబంధనలను నేర్చుకొని లైసెన్స్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు సిహెచ్ కరుణాకర్, ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, బి శ్రీపాల్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పిరేషనల్ బ్లాక్ లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

మొదటి పేజీ తరువాయి...

క్షయ, మధుమేహ వ్యాధిగ్రస్తుల వివరాలు అందించాలని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సకాలంలో పోషకారాన్ని అందించాలని, సామ్ మామ్ లో 6 నెలల నుండి 6 సంవత్సరాల లోపు వయసు గల పిల్లల ఎత్తు, బరువు పరిశీలించి మానసిక, శారీరక ఎదుగుదలను పర్యవేక్షించాలని, వివరాలు పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు. తిర్యాణి బ్లాక్ లోని అంగన్వాడీ కేంద్రాలలో మూత్రశాలలు, త్రాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.తిర్యాణి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో టి ఫైబర్ సౌకర్యం కల్పించాలని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని, మహిళ స్వయం సహాయక సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ బ్యాంకు రుణాలు అందించి సంఘాలను బలోపేతం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాశాఖ అధికారులు బడి వయసు గల బడి బయట పిల్లలను గుర్తించి తిరిగి బడిలో చేర్పించాలని, బడి వయసు గల ఒక్కరు కూడా బయట ఉండకూడదని తెలిపారు. 10వ తరగతిలో 60 శాతం పైన మార్కులు సాధించిన వారి వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలని, ప్రతి పాఠశాలలో బాలికల కొరకు ప్రత్యేక మూత్ర శాలల నిర్మాణాలు చేపట్టాలని, పాఠశాలలకు అవసరమున్న కంప్యూటర్, ప్రింటర్లు అందజేసేందుకు వివరాలు సమర్పించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఆస్పిరేషనల్ బ్లాక్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తిర్యాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్, విద్య, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. మండల కేంద్రంలో చేపట్టిన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసి, వైద్య సిబ్బందిని నియమించి ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా వైద్య సేవలు అందించేందుకు అధునాతన వైద్య పరికరాలు, అవసరమైన మందులు ఇతర సౌకర్యాలను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, ప్రహరీగోడ, అదనపు గదులు, వంటశాల, భోజనశాల ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల-కళాశాల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు విద్యను మరింత అందుబాటులో తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పదోన్నతి పొందిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ను

## సన్మానించిన కళాశాల సిబ్బంది.

**నిర్మల్ మే 3, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న సుధాకర్ కు కాకతీయ యూనివర్సిటీ ఆచార్యుడిగా పదోన్నతి లభించింది. శనివారం కళాశాలలో అధ్యాపకులు డా.మధు, అసోసియేట్ ప్రొఫెసర్ మురళి, నర్సయ్య,రాజశేఖర్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందిన వారు చాలా తక్కువగా ఉన్నారని.. సుధాకర్ జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి..

క్రీడలు, ఇతర రంగాలలో జట్టులో ఉన్న సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే విజయం సాధించవచ్చని అన్నారు. ప్రతి రోజు కొత్త విషయాలను నేర్చుకోవాలని, వేసవి శిక్షణ శిబిరాలలో విద్యార్థులకు కొత్త విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మనం నేర్చుకునే అంశాలను నిశితంగా పరిశీలిస్తే విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని, ప్రజా ప్రయోజనకరంగా వినూత్న ఆవిష్కరణలు రూపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఒక సమస్యను అనేక దారులలో పరిష్కరించవచ్చని, చివరగా పూర్తి స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యమని అన్నారు. క్రీడలు, సంగీతం, చిత్రలేఖనం ఇతర రంగాలలో ప్రయత్నించడమే తొలి విజయమని, ఏకాగ్రత, ఇష్టంతో నేర్చుకుంటే నైపుణ్యత సాధించవచ్చు అని అన్నారు. ఏ అంశంలోనైనా నిరంతరం ప్రయత్నిస్తుంటే ఆ రంగంలో రాణించవచ్చని, ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే క్రమశిక్షణ, చిత్తశుద్ధితో ప్రయత్నించాలని తెలిపారు. జిల్లాలోని 18 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నుండి దాదాపు 200 మంది విద్యార్థినులను తీసుకురావడానికి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, నస్పూర్ మండల విద్యాధికారి దామోదర్ రావు, శిబిరం సమన్వయకర్త, నస్పూర్ ప్రత్యేక అధికారి మౌనిక సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తనపై తప్పుడు కేసు పెట్టించారు

**- మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి గౌస్**

**బెల్లంపల్లి, మే 03, సూర్య మేజర్ న్యూస్:**

తనపై కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ అక్రమంగా తప్పుడు కేసు పెట్టించారని పేర్కొంటూ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి గౌస్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆయన బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహం గద్దె పై బైఠాయించి ఎఫ్ ఐ ఆర్ ప్రతులను పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఫ్లెక్సీ టౌన్ కాంగ్రెస్ కార్యాలయంలో ఉండగా కొద్ది రోజుల క్రితం ఫ్లెక్సీ ని తొలగించారన్నారు. ఈ విషయంపై తాను కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య ను అడి అడిగినట్లు గౌస్ తెలిపారు.ఈ విషయంపై మల్లయ్య ఇష్టం వచ్చినట్లు తననను దూషించారని ఆయన గౌస్ తెలిపారు. అంతేకాకుండా తాను ఎమ్మెల్యే ను,పార్టీ ని దూషించినట్లు మల్లయ్య బెల్లంపల్లి వన్ టౌన్ పోలిస్టేషన్ లో ఫిర్యాదు చేశాడని ఆయన తెలిపారు. తానుపార్టీని, నాయకులను ఎప్పుడు దూషించలేదన్నారు. తనపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పెట్టించిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని ఈ విషయమై పార్టీ అధిష్టానం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

## చెరువు తవ్వకాలు ఆపాలి అన్నందుకు ఎమ్మెల్యే అసహనం.

మొదటి పేజీ తరువాయి...

### - చెరువు మట్టితో కెనాల్ పూడ్చివేత

గంపలపల్లి నుంచి వచ్చే ఇరిగేషన్ కెనాల్ ను ఇటిక్యాల చెరువులోని నల్లమట్టితో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పథకం ప్రకారం పూడ్చివేస్తున్నారు. ఇరిగేషన్ నిబంధనల ప్రకారం, కెనాల్ ను పూడ్చివేయడం లేదా ధ్వంసం చేయడం విరుద్ధం కానీ ఇదే చెరువులో తీసిన మట్టిని గొలుసుకట్టు విధానం ద్వారా గంపలపల్లి చెరువు నుంచి చేరే వరద నీటిని అడ్డుకోవడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు స్కెచ్ వేశారు. ఇప్పటికే కొంత భాగం కెనాల్‌ను చెరువు మట్టితో పూడ్చివేశారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారుల లంచాలకు మరిగి ఎఫ్ టీ ఎల్, బఫర్ జోన్ లను గుర్తించడం లేదని నాయకులు ఆరోపించారు.మట్టి మాఫియా రాత్రి, పగలు తేడా లేకుండా టిప్పర్ లతో మట్టిని నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నారు.ఇటుక బట్టిలకు మట్టి పేరుతో చెరువు లోని మట్టిని తవ్వి అదే చెరువుకు నీరు వచ్చే ప్రధాన కెనాల్ ను మూసివేసే పనిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిమగ్నమయ్యారు.ఇటిక్యాల చెరువులో మట్టి తవ్వకాలు చేస్తూ ఇటుక బట్టీలకు తరలించకుండ వేరే ప్రాంతాలకు మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని సీపీఐ ఏంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, మండల కార్యదర్శి దొండ ప్రభాకర్, చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కన్వీనర్ సప్ప రవి, మత్స్య కారులు ఆందోళన చేపట్టారు.ముఖ్యంగా రియల్ ఎస్టేట్ మాఫియా ప్రోద్బలంతో చెరువు హద్దులు మాయమయ్యేలా మొరం, మట్టితో చెరువును నింపివేస్తున్నారని మండిపడ్డారు.అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును చెరువు కబ్జాపై ప్రశ్నించగా, ఇన్ని రోజులు గుట్టలు, చెరువులు మాయం చేస్తుంటే ఏం చేశారు? ఇప్పుడు మీకు కమీషన్లు ఇవ్వకపోవడంతో ప్రశ్నిస్తున్నారా? మొరం, గుట్టలను ఆక్రమిస్తే ఇన్ని రోజులు ఏం పీకారు అని పరుషపదజాలంతో మత్స్య కారులు, సీపీఏం నాయకులపై ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు.

### అధికార పార్టీ నాయకుల హస్తం ఉంది.
### - దొండ ప్రభాకర్,సీపీఐ ఏంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు

ఇటిక్యాల చెరువు కబ్జాలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల హస్తం ఉంది. ఎఫ్ టీ ఎల్, బఫర్ లను గుర్తించకుండా అధికారులను అడ్డుకుంటున్నది ఎవరూ?కెనాల్ ను మట్టితో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నింపుతున్న కూడా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు? ఇప్పటికైనా సరైన చర్యలు చేపట్టకపోతే ఆందోళనలు చేస్తాం.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ,,,,,,,, ఎమ్మెల్యే పాయల్ శంకర్..

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్ :**

పేదింటి ఆడపిల్లల పిల్లలకు ప్రభుత్వం అందించే సహాయాన్ని



లబ్ధిదారులకు త్వరగా అందే విధంగా చూడాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం అదిలాబాదులోని జెడ్పి సమావేశం మందిరంలో బోరజ్, జైనథ్, రూరల్, బేల మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ విలాస్ పటేల్, మండల తహసిల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను కలసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**శ్రీరాంపూర్, మే 03, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగను ఎస్సీ వర్గీకరణ జరిగిన అనంతరం తొలిసారిగా 2 మే 2025 శుక్రవారం రోజున మందకృష్ణ మాదిగకు హైదరాబాద్ అమీర్పేట సొంత నివాసంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచు శంకర్ వర్మ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మురళి కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్, సతీష్ కుమార్, సతీష్, అరికెళ్ల సతీష్, పవన్ తదితరులు పూల బొకే శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు.

## వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
### - జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**ఆదిలాబాద్: మే 3,సూర్య మేజర్ న్యూస్:**

వేసవి లో భానుడి ప్రతాపం రోజు రోజుకి తీవ్రరూపం దాల్చి



ప్రజలను అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్న నేపథ్యంలో వేసవికాలం అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.ఇంట్లో ఉండే వృద్ధులు, పిల్లలు కూడా వడదెబ్బకు గురయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని ఈ సందర్భంగా కొన్ని జాగ్రత్తలు పాటించి వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.వడదెబ్బకు గురైనప్పుడు సరైన చర్యలు తీసుకోకపోతే ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశం ఉంటుందని,వేసవిలో వడదెబ్బ తగలకుండా ఉండాలంటే, శరీరానికి తగినంత నీరు అందించడం, ఎండ తగలకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవడం,తేలికైన దుస్తులు ధరించడం, మధ్యాహ్న వేళలో బయటకు వెళ్లకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో వెళ్లవలసివస్తే గొడుగు , వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం ముఖ్యం. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు:

### శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోండి:

వేసవిలో శరీరానికి తగినంత నీరు అందించడం చాలా అవసరం. ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి, ముఖ్యంగా చల్లటి నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, పండ్ల రసాలు వంటివి. ఎండలో ఎక్కువసేపు ఉండటం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి వడదెబ్బ తగలవచ్చు. కాబట్టి, నీడలో ఉండటం, టోపీ, గొడుగు వంటివి ఉపయోగించడం, సూర్యరశ్మిని నిరోధించే దుస్తులు ధరించడం మంచిది. వేసవిలో తేలికపాటి వస్త్రాలను ధరించడం మంచిది. రంగుల దుస్తులను ధరించడం వల్ల సూర్యరశ్మి శరీరంపైకి ఎక్కువగా పడుతుంది. మధ్యాహ్న వేళలో ఎండ చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఆ సమయంలో బయటకు వెళ్లడం మంచిది కాదు. వీలైతే ఉదయం, సాయంత్రం గాలి

### చల్లగా ఉన్నప్పుడు బయటకు వెళ్లడం మంచిది.

వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోండి: వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, వాంతులు, మైకము, అధిక జ్వరం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి, డాక్టర్ సూచనల ప్రకారం మందులు తీసుకోవడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**సోన్ మే 3 సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు లోకి చేపల వేటకు వెళ్లి వ్యక్తి మరణించినట్లు ఎస్సై గోపి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన మృతుడు సాలోకె బసవరాజ్ (47) అనే వ్యక్తి ప్రతిరోజు లాగే శుక్రవారం చేపల వల, తెప్ప తీసుకొని చేపలు పట్టడానికి ఎస్సారెస్పీ డ్యాం లోకి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని మృతుడి ఆచూకీ గురించి వెతుకుతుండగా శనివారం మృతుడు డ్యాం వాటర్ లో కాళ్లకు చేపల వల చుట్టుకొని ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణించినాడని తెలిపారు. మృతునికి ముగ్గురు కొడుకులు ఒక కూతురు ఉన్నారని, మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ఒకే రాత్రి 3 చోట్ల హిందూ ఆలయాలలో చోరీ

**కాగజ్నగర్ , మే 3, సూర్య మేజర్ న్యూస్**

హిందూ ఆలయాలనే టార్గెట్ చేస్తూ వరుస చోరీలు దేనికి సంకేతం?? సిర్పూర్ నియోజకవర్గంలో వరుస చోరీలపై హిందూ జాగరణ్ మంచ్ తీవ్ర ఆగ్రహం.సిర్పూర్ నియోజకవర్గంలో ముఖ్యంగా కాగజ్‌నగర్ లో గత కొన్ని నెలలుగా హిందూ ఆలయాలనే టార్గెట్ చేసుకుని దొంగతనాలు జరుగుతున్నయి.శుక్రవారం ఒక్క రోజు రాత్రే ఇటు కాగజ్‌నగర్ పట్టణం కాపువాడలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, అలాగే కాగజ్‌నగర్ మండలం బట్ పల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో, అలాగే దహెగాం మండలంలోని గొర్లకుంట గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడడం పై హిందూ సంఘాలు తీవ్ర ఆగ్రహం తో పాటు అనుమానం కూడా వ్యక్తం చేస్తున్నారు.దీనిని సాధారణ విషయంగా భావించకుండా దొంగలను వెంటనే పట్టుకుని వారిని కఠినంగా శిక్షించాలని హిందూ సంఘాలు, హిందూ జాగరణ్ మంచ్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.అలాగే దొంగతనానికి పాల్పడిన వారిని ఖచ్చితంగా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి వారి పేర్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నామనీ రాత్రి జరిగిన దొంగతనాలు పనిగట్టుకుని పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగినవని, ఇది ఖచ్చితంగా పిచ్చోడి పని కాదని ఎవరికైనా అర్థం అవుతుంది. దొంగతనానికి పాల్పడిన వారిని త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని కాగజ్నగర్ హిందూ జాగరణ మంచ్ సభ్యులు డిమాండ్ చేశారు .

## గ్రంథాలయం అనేది మానవ జ్ఞాన సంపదకు నిలయం
### ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్

**తిర్యానీ, సూర్య మేజర్ న్యూస్**

గ్రంథాలయం అనేది మానవ జ్ఞాన సంపదకు నిలయం అని



ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. శనివారం రోజున తిర్యాని పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్థానిక యువతి యువకుల చేత గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో చీకట్లను పారదోలే శక్తి ఒక్క చదువుకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. సమాజంలో పోలీస్ పాత్ర ఎనలేని దాని పేర్కొన్నారు. ప్రజలకు పోలీసులకు మధ్య దూరాన్ని తగ్గించడం కోసమే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఏ అవసరం వచ్చిన పోలీసులను సంప్రదించవచ్చని తెలిపారు. సమాజంలో యువత చెడు మార్గాన్ని విడనాడి మంచిని ఎంచుకోవాలని సూచించారు. బాంబుల నిలయంగా ఉన్న పోలీస్ స్టేషన్ మండల గిరిజన యువతి యువకుల అభివృద్ధి కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన తిర్యాణి యువ ఎస్ఐ శ్రీకాంత్ ను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని యువతీ యువకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఉన్న శిఖరాలను అవరోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బన సర్కిల్ సీఐ బుద్ధే స్వామి, తిర్యాని ఎస్ఐ శ్రీకాంత్, ఆదివాసీ సంఘాల నాయకులు పోలీస్ సిబ్బంది నిరుద్యోగ యువతి యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అటవీశాఖ ప్రొటెక్షన్ వాచర్లకు యూనిఫామ్ లు అందజేత

**సారంగాపూర్,ఏప్రిల్ 4,సూర్య మేజర్ న్యూస్**

విధి ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అటవీ శాఖ చించోలి (బి) అర్బన్ పార్క్ లో పనిచేసే ప్రొటెక్షన్ వాచర్లకు యూనిఫామ్,బ్యాగ్, షూస్,లాఠీ లను ఐఎఫ్ఎస్ అధికారి శరవణన్,జిల్లా అటవీ శాఖ



అధికారిని నాగిని బాను,చేతుల మీదుగా శనివారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా విధి ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ ధీరజ్ కావేరి,డాక్టర్ విజయ కావేరి లు మాట్లాడుతూ విధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 వేల రూపాయలతో వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు 50 నీటి చలమలను ఏర్పాటుచేసినట్లు నిర్మల్ జిల్లాలోని ఆదివాసి గ్రామాన్ని దత్తత తీసుకొని ప్రాథమిక వసతులను ఏర్పాటు చేసినట్లు,వికలాంగులకు ట్రై సైకిల్ లు పర్యావరణం,విద్య,ఆరోగ్యం, తదితర అంశాలపై తమ ఎన్జీవో ద్వారా సేవలను అందజేస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలియజేశారు.వీరు చేస్తున్న సేవలను అధికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఎఫ్ఆర్ఓ వేణుగోపాల్,మామడ ఎఫ్ఆర్ఓ రాథోడ్ అవినాష్, సారంగాపూర్ ఉప అటవీ క్షేత్రాధికారి ఎండి నజీర్ ఖాన్,ఎఫ్ఎస్ఓ వేణుగోపాల్ వేణుగోపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి :ఎంఈఓ

**కాగజ్నగర్ , మే 3 , సూర్య మేజర్ న్యూస్:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలో ఎంపిక చేయబడిన 10 ఉన్నత పాఠశాలలలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు తరగతులు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ తెలిపారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 1 తారీకు నుండి 15వ తారీకు వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందనీ ఈ కార్యక్రమంలో విద్యార్థులకు చిత్రలేఖనం, యోగ, నృత్యం, క్రీడలు, కరాటే తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు, ఇట్టి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రజలకు మరింత అందుబాటులోకి వైద్య సేవలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్రోడ్డులో నిర్మితమవుతున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రిని మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను స్థానికంగా అందించేందుకు జిల్లా కేంద్రంలో క్రిటికల్ కేర్ సెంటర్తో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజల సౌకర్యార్థం 400 పడకలు, క్రిటికల్ కేర్ సెంటర్లో 50 పడకలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య సేవలు అందించేందుకు అధునాతన పరికరాలు సమకూర్చడంతో పాటు అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పూడ్చిన కాల్వకు మోక్షం
### - ప్రజా ఫిర్యాదు కు స్పందించిన తహసిల్దార్ దిలీప్ కుమార్

**లక్షెట్టిపేట, మే03, సూర్య మేజర్ న్యూస్:**

భూ సమస్యల పరిష్కారించి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు జిల్లా పాలనాధికారి కుమార్ దీపక్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావిర్యాదులు విభాగానికి అందుతున్న ఫిర్యాదులకు తక్షణ స్పందన లభిస్తుంది బాధితులు ఫిర్యాదు చేసిన వారం నుండి 15 రోజుల వ్యవధిలోనే కేసులను అధికారులు పరిష్కరిస్తున్నారు. లక్షట్ పేట్ మండలం వెంకట్రావుపేట గ్రామంలో పంట కాలువను గ్రామానికి చెందిన బత్తుల మధుకర్ కొంతకాలం క్రితం తన స్వప్రయోజనాల కోసం పూడ్చివేశాడు దీనిపై గతంలో పలుమార్లు గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా తాను పూడ్చిన కాలువను తిరిగి పునరుద్ధరిస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చారు కానీ సంవత్సరాలు గడుస్తున్న సమస్య పరిష్కారం కాకపోవడంతో బాధిత రైతు వేమునూరి శంకరయ్య గత నెల 22న తహసిల్దార్ దిలీప్ కుమార్ కు ఫిర్యాదు చేశారు దీంతో మండల స్థాయి కమిటీ సభ్యులైన తహసిల్దార్ దిలీప్ కుమార్ ఎస్సై గోపతి సురేష్, ఇరిగేషన్ జేఈ రాజేందర్ లు కలిసి శంకర ఇచ్చిన ఫిర్యాదు పై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ నిర్వహించారు అనంతరం బత్తుల మధుకర్ ను పిలిచి పూడ్చిన కాలువను పునరుద్ధరించాలని ఆదేశించారు. దీనికి అంగీకరించిన ఆయన సుమారు లక్ష రూపాయల విలువైన పైపులు ఇతర సామాగ్రి తెప్పించారు. సోమవారం నుంచి పునరుద్ధరణ పనులు ప్రారంభించనున్నట్లు తహసిల్దార్ దిలీప్ కుమార్ వెల్లడించారు. ఏళ్లుగా సమస్య పరిష్కారానికి ను నోచుకోకుండా ఇబ్బంది పడుతున్న రైతులు తమ సమస్య పరిష్కారంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## మాదాపూర్ లో కూరగాయల మార్కెట్ ప్రారంభం

**సోన్, మే 3 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని మాదాపూర్ గ్రామంలో శనివారం వి డి సి ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్ ను ప్రారంభించారు. వీడీసీ సభ్యులు మాట్లాడుతూ మాదాపూర్ గ్రామంలో ప్రతి శనివారం కూరగాయలతో పాటు మార్కెట్లో అన్ని రకాల దుకాణాలు అందుబాటులోకి ఉంటాయని, ఎన్నో రోజుల నుండి మాదాపూర్ గ్రామంలో సంతను ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ, శనివారం మార్కెట్ ను ప్రారంభించామని అన్నారు. ప్రతి శనివారం జరిగే మార్కెట్ ను మాదాపూర్ గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వి డి సి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బందు విజయవంతం

**మంచిర్యాల క్రై, సూర్య మేజర్ న్యూస్ :** పహల్గాంలో హిందూ యాత్రికుల మీద జరిగిన జిహాదీ ముస్లిం తీవ్రవాదుల దాడిని ఖండిస్తూ శనివారం మంచిర్యాలలో అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందును పాటించాయి ఈ బంద్ కు మద్దతుగా అన్ని జకీయ పార్టీలు, హిందూ సంఘాలు షాపింగ్ మాల్స్ యజమానులు, ఆటో డ్రైవర్లు స్థానిక ఐబీ చౌరస్తా నుండి వీధివీదులు తిరుగుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్ తీవ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. తీవ్రవాదుల కుట్రలో ప్రాణాలు కోల్పోయిన అమాయక భారతీయుల కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని వారు కోరారు.

## రైతుల సౌకర్యార్థం
# లారీల సంఖ్య పెంపు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల మేరకు వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో వరిధాన్యం తరలింపుకు అవసరమైన లారీల సంఖ్యను పెంపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, సెక్టార్-1, 2, 3, 4 ట్రాన్స్పోర్ట్ గుత్తేదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియలో జాప్యం జరుగకుండా లారీల సంఖ్య పెంచే విధంగా ట్రాన్స్పోర్ట్ యజమానులు సహకరించాలని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లులలో దిగుమతి ఆలస్యం అవుతున్నట్లయితే కరీంనగర్కు ధాన్యం తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెక్టార్-1కు 200 లారీలు, సెక్టార్-2కు 100 లారీలు, సెక్టార్-3కు 200 లారీలు, సెక్టార్-4కు 100 లారీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, ట్రాన్స్పోర్ట్ గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కుల గణన చట్టాన్ని స్వాగతించిన బహుజన్ సమాజ్ పార్టీ
### - సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం

**మందమర్రి, మే 3, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు కులగణన చేయాలని చట్టం చేయడం పట్ల బహుజన్ సమాజ్ పార్టీ స్వాగతిస్తుందని సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ రామచంద్ర తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా పహెల్గా ఉగ్రదాడి మృతులకు ఆత్మ శాంతి చేకూరాలని దాడికి కారణమైన ఉగ్రవాదులను అణచివేసేందుకు పాకిస్తాన్ దేశానికి బుద్ధి చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్న బహుజన్ సమాజ్ పార్టీ సాగతిస్తుందని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేయడానికి చట్టాన్ని రూపొందించిందని దీనికి కూడా బహుజన్ సమాజ్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని, గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్ల కాలంలో ఈనాడు కులగనన చేయలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసిందని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం తప్పుల తడకతో బీసీలకు అన్యాయం చేసే విధంగా వారి జనాభా సంఖ్యను తగ్గించి చూపించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు ఎప్పుడైనా అన్యాయమే జరిగిందని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో మంచిర్యాల జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా అదే పంథాలో నడుస్తున్నారని అభివృద్ధి అనేది మచ్చుకైనా కానరావడం లేదని అన్నారు. బీసీల అభివృద్ధి మంచిర్యాల జిల్లా అభివృద్ధి కోసం పోరాటం చేసేందుకు బహుజన్ సమాజ్ పార్టీని మరింత పటిష్టపరుస్తామని, నియోజకవర్గ మండల గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, నాయకులు గాజుల శంకర్, దుర్గం రాజశేఖర్, కుమ్మరి కృష్ణ చైతన్య, సతారపు నారాయణ, ఎంజి జోసెఫ్, బ్యాగరీ ఈశ్వర్, బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, గద్దల వినోద్, బూడిద అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**మందమర్రి, మే 3, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభం కానుందని, ఇంటర్ మీడియట్ లో చేరేందుకు విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ కళాశాలలోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ చూపుతున్నారని, రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతూ జిల్లాలో టాప్ ర్యాంకులు సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో 10 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 5 నుండి 20 వ తారీకు వరకు అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపీసీ, బైపిసి, సిఈసి, ఎంఈసిలలో ప్రతి గ్రూప్ లో 40 సీట్లు ఉన్నాయని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు వచ్చిన మెరిట్ ఆధారంగా ఆయా గ్రూప్ లలో సీట్ల భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి రుసుము లేకుండా http://183.82.97.97/mstg ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన విద్యార్థుల జాబితా ఈ నెల 26 న మోడల్ కాలేజీలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి కలదని, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు.

## రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు -కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 341 కేంద్రాలు ప్రారంభించి ఇప్పటి వరకు 160 కొనుగోలు కేంద్రాల ద్వారా 4 వేల 335 మంది రైతుల వద్ద నుండి 37 వేల 730 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 15 కోట్ల 47 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిత్యం 4 వేల నుండి 6 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 155 లారీల ద్వారా 1 వేయి 600 నుండి 3 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 48 మిల్లులకు, జిల్లాలోని 16 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 3 కోట్ల రూపాయల నుండి 5 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులను అభినందించిన ఏసిపి రవికుమార్

**బెల్లంపల్లి, మే 03, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. 2024-2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవతరగతి పరీక్ష ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు వావిలాల. సాయి త్రిగుణ్ 558/600,బోడకుంట. వర్ష 553/600 సాధించారు. స్కూల్ టాపర్లుగా మార్కులు సాధించిన విద్యార్థులను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. వీరితో పాటు 500 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు విజయదుందుభి మోగించి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవిప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రాజా రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పవర్ గ్రిడ్ లైన్లను పరిశీలించిన ఐఎఫ్ఎస్ అధికారి

**సారంగాపూర్,ఏప్రిల్ 4,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కొట్ల (బి)అటవీ బీట్ కంపార్ట్మెంట్ నెంబర్ 1024 లో గల పవర్ గ్రిడ్ లైన్ లను ఐఎఫ్ఎస్ అధికారి శరవణన్, జిల్లా అటవీ అధికారి నాగిని భాను తో కలిసి శనివారం రోజు పరిశీలించారు. వార్ధా నుండి హైదరాబాద్ వరకు ఏర్పాటు చేసిన పవర్ గ్రిడ్ 765 కేవి పవర్ లైన్ లను అటవీ పరిధిలో నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేశారో లేదో పరిశీలించారు. వీరి వెంట సారంగాపూర్ మండల ఉపఅటవీ క్షేత్ర అధికారి నాజిర్ ఖాన్, ఎఫ్ బిఓ వెన్నెల ఉన్నారు.